నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 19, ఏప్రిల్ 2024 పేజీలు - 8


# మొదటి రోజు 4 నామినేషన్లు





## జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో

లోక్‌సభ ఎన్నికలలో భాగంగా మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి 4 అభ్యర్థులు 6 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. చొల్లేటి ప్రభాకర్ స్వతంత్ర్య అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరుపున వారి ప్రతిపాధకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తరుపున రచ్చ సుభద్రా రెడ్డి ఒక సెట్ నామినేషన్‌ను, ప్రజావాణి పార్టీ తరుపున లింగిడి వెంకటేశ్వర్లు 2 సెట్ల నామినేషన్‌ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.

# అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవిఎంల తరలింపు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



వివరాలు 2లో

# హీట్ ఎక్కిన రాజకీయాలు

## – మొదటి రోజున 4 నామినేషన్లు

## – 25 వరకు నామినేషన్ల స్వీకరణ

నల్గొండ జిల్లా బ్యూరో



వచ్చే నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల పర్వం గురువారం నాడు మొదలైంది. నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజున నల్గొండ పార్లమెంట్‌లో 4గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 25 వరకు ఉండగా 26న నామినేషన్ల స్క్రూటిని, 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. అయితే మే 13న పోలింగ్, జూన్ 4 నాడు కౌంటింగ్ ఉండనుంది. జూన్ 6వ తేదిన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. నల్గొండ పార్లమెంట్ పరిధిలో 6 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. నామినేషన్లు వేసేందుకు మూడు ప్రధాన పార్టీలు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు సిద్దమవుతున్నారు. ఈ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఎవరికి ప్రజా బలం ఎక్కువ ఉందో నిరూపించుకునేందుకు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా ఉన్నాయి. సోషల్ మీడియాలో ఇప్పటికే రెచ్చిపోయి విమర్శలు చేసుకుంటున్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు పెట్టినా విమర్శల జోరు కొనసాగుతుంది. ముఖ్యంగా ప్రధాన పార్టీలయిన కాంగ్రెస్, బిజెపి, పోటాపోటీగా ప్రచారాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కొంత స్తబ్దతగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. కనీసం ప్రధాన పార్టీలు 20 నుంచి 30 వేల మంది జనాలను నామినేషన్ల సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుదురూ రఘువీర్ రెడ్డి, మంత్రులు, సీనియర్ నాయకులతో పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి నామినేషన్లు వేసేందుకు సిద్దమవుతున్నారు. బిజెపి అభ్యర్థి మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగి బిజెపిలో చేరడంతో ఆయనకు ఉన్న పరిచయాలతో జనాన్ని పెద్ద ఎత్తున తరలించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నియోజకవర్గాల వారిగా ఇంచార్జీలను సైతం నియమించారు. ఆ నియోజకవర్గాల నుండి జనాన్ని భారీగా తరలించి బలనిరూపణకు సన్నద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కూడా ప్రచారాన్ని నియోజకవర్గాల్లో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆయన నామినేషన్ వేసే రోజు మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, హరీష్‌రావులు పాల్గొననున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నల్గొండ పార్లమెంట్ పరిధిలో 14 లక్షల 90 వేల 431 మంది ఓటర్లు ఉన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని దేవరకొండ, నాగార్జునాసాగర్, మిర్యాలగూడ,

మిగతా 2లో

# త్రాగునీటి విషయంలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

## ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా



నల్గొండ జిలా బ్యూరో

అడవిదేవులపల్లి మండలం చిట్యాల టెయిల్ పాండ్ వద్ద ఉన్న ఇన్ టేక్ వెల్ నుండి నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రట రీ సందీప్ కుమార్ సుల్లానియా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన టెయిల్‌పాండ్ ఇన్‌టేక్ వెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ తాగునీటికి పరిస్థితిని పరిశీలించారు. ఇన్‌టేక్ వెల్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాగునీరు, భవిష్యత్తులో అవసరమయ్యే తాగునీరు తదితర విషయాలను అధికారులతో చర్చించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటికి సమస్యలు ఉత్పన్నం కాకుండా తాగునీటీ పంపులను ప్రస్తుతం ఉన్న నీటమట్టానికి మరో 10 ఫీట్లు కిందికి దించాలని అయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన ఉదయ సముద్రం రిజర్వాయర్‌ను తనిఖీ చేసి అక్కడ తాగు నీటి పరిస్థితిని పరిశీలించారు. మిషన్ భగీరథ ఇంట్రా సమస్యలు, బల్క్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ప్రిన్సిపల్ సెక్రటరీ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్, రాష్ట్ర మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్ రెడ్డి, సీఈ చెన్నారెడ్డి, మిషన్ భగీరథ జిల్లా ఎస్ ఈ వెంకటశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం

## ప్రజలకు బీజేపీ క్షమాపణ చెప్పాలి

## ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





కోదాడ, మేజర్ న్యూస్ : కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేగ బాబు ఫంక్షన్ హాల్‌లో నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీతో ప్రమాదం ఉందన్నారు. బీజేపీ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్‌తో పాటు విభజన హామీలు బీజేపీ నెరవేర్చలేదన్నారు. ప్రజలకు బీజేపీ క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజలు బీజేపీకి ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దన్నారు. ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఇంటికి పంపాలని కోరారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిద్రపోకుండా పని చేయాలని కోరారు. తాను, ఎమ్మెల్యే పద్మావతి ఎల్లప్పుడూ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. ఎమ్మెల్యేలు పద్మావతి, జైవీర్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, ఎర్నేని బాబు, పాండురంగారావు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవేటి రామారావు, మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఆర్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

8లో

సూర్య



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

### మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్

### 5 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ, సిసి నిర్మాణం

### ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన కొండూరు శ్రీనివాస్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని ప్రభుత్వ దావకాన సమీపంలోని ముత్యాలమ్మ గుడిలో ఐదు లక్షల రూపాయల సొంత డబ్బుల తో ప్రహరీ గోడ నిర్మాణం, సీసీ పనులు కొండూరు నరసింహ వారి కుమారులు మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ పనులు చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ మండల నాయకులు మామిడి పరమేష్ గౌడ్, వడ్డెర బస్తి మహిళలు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రశ్నించే గొంతుక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్‌ను భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి కోరారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జహంగీర్ గత 30 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేశారని రైతంగ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేస్తున్న పోరాటాలలో పాల్గొన్నారని అన్నారు. విద్యార్థి, మేధావులు,చైతన్యం గల తుంగతుర్తి నియోజకవర్గ గత పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సిపిఎంకు ఓటేసి గెలిపించాలని కోరారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల పాలనలో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందుకు అనేక వాగ్దానాలు చేశారని, ఇండ్లు లేని వారి కోసం ఇండ్ల నిర్మాణం చేపడతామని బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని ప్రజల ఖాతాలో వేస్తామని ఉద్యోగాలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చి గెలుపొంది 10 సంవత్సరాలు అయినా హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. దేశంలో బిజెపి కుల,మతాల మధ్య విభేదాలను సృష్టిస్తుందని అన్నారు. మరోసారి కేంద్రంలో ప్రధానిగా మోడీ వస్తే దేశం కాషాయ రంగులోకి మారుతుందని రాజ్యాంగాన్ని మార్చి ఉన్నత వర్గాలకే మేలు జరిగే విధంగా చేస్తారని విమర్శించారు.నేడు భువనగిరిలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి పోలిట్ బ్యూరో సభ్యులు బి వీ రాఘవులు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యే ఈ కార్యక్రమంలో సిపిఎం అభిమానులు కార్యకర్తలు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జి నరసింహారావు, కొప్పుల రజిత, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ,మద్దిరాల మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల నాయకులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బాణాల విజయ్, బాలకృష్ణ, తిరుమలేష్, మధు, శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్‌యస్ నాయకుడు అంత్యక్రియల్లో పాల్గొన్న నాయకులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిన్న ప్రమాదంలో మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సందినేని జనార్ధన్ రావు భౌతికకాయం వద్ద ప్రముఖుల నివాళి అశ్రు నయనాలతో బిఆర్ఎస్ నాయకులు బంధువులు స్నేహితులు, అభిమానుల కడపటి వీడ్కోలు. తమ అభిమాన నాయకుడిని కడసారి చూసుకోవడానికి వందలాదిగా తరలివచ్చి, శ్రద్ధాంజలి ఘటించిన కార్యకర్తలు ప్రజలు. ఐటీ టవర్ వద్ద గల శాంతి ధామంలో మధ్యాహ్నం ఒంటిగంటకు అంత్యక్రియలు పూర్తి మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో సినీ నటుడు రఘుబాబు కారు వెనుక నుండి బలంగా తగలడంతో అక్కడికక్కడే మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంధినేని జనార్దన్ రావు అంత్యక్రియలు మధ్యాహ్నం ఐటి టవర్ వద్ద గల శాంతి ధామంలో నిర్వహించారు. వందలాదిగా తరలి వచ్చిన పార్టీ నాయకులు స్నేహితులు కుటుంబ సభ్యులు బంధువులు అభిమానుల అశ్రునయనాల మధ్యన జనార్దన్ రావు కుమారుడు సంధినేని భరత్ కుమార్ చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేశారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి స్వయంగా పాడేమోసి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జనార్దన్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సంధినేని జనార్దన్ రావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ జనార్దన్ రావు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని గొప్ప నాయకుడిని కోల్పోయమని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తిఅని, పార్టీ ఏ పని అప్పగించిన.. సమర్థవంతంగా నిర్వహించే వారని పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని..తెలియజేశారు. కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, తమ కుటుంబ సభ్యులతో కలిసి జనార్దన్ రావు నివాసంలో వారిభౌతిక దేహాన్ని సందర్శించారు. ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోలేక కొద్ది గంటల క్రితం ముందు వరకు తనతో ఉండి తనతో మాట్లాడిన జనార్దన్ రావు, తీవ్ర గాయాలతో విగతజీవుడుగా కనిపించడంతో తీవ్ర దిగ్భ్రమకు లోనై చలించి పోయారు. హృదయ విదారకంగా రోదిస్తున్న కుటుంబ సభ్యులను.. బంధువులను.. ఓదార్చలేక స్థాణువులైనారు. తనకు అత్యంత సన్నిహితుడు సోదరతుల్యుడైన..జనార్ధన్ రావు మృతిని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు, బంధువులు స్నేహితులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు..గోన విష్ణువర్ధన్ రావు, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మాజీ ఆర్.ఓ మాలె శరణ్య రెడ్డిమాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా జడ్పిటిసి చిట్ల వెంకటేశం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బకరం వెంకన్న కంచనపల్లి రవీందర్రావు, కొండూరు సత్యనారాయణ, గాదె రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవ రెడ్డి, ఆలకుంట నాగరత్నం రాజు దోటి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ తిప్పర్తి కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి అయితగొని యాదయ్య, కౌన్సిలర్లు మారగోని గణేష్, యామా దయాకర్, గోన రవీందర్రావు, మెరుగు గోపి రావుల శ్రీనివాస్ రెడ్డి, జమాల్ ఖాద్రి, జాఫర్, బడుపుల శంకర్, కందుల లక్ష్మయ్య, నాగులవంచ వెంకటేశ్వరరావు, కట్ట వెంకటరెడ్డి, తలారి యాదగిరి, కౌకూరి వీరాచారి గంజి రాజేందర్ మహిళా నాయకులు మామిడి పద్మ, యాట జయప్రద రెడ్డి, కున్ రెడ్డి సరోజ, కోంద్రస్వరూప కొప్పోలు విమలమ్మ, గాలి రాధిక, పెరిక ఝాన్సీతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హీట్ ఎక్కిన రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

నల్గొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున ప్రధాన పార్టీలు ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. 14 లక్షల 90 వేల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 1813 పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలయిన కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు వ్యూహాత్మకంగా ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఏదేమైనప్పటికీ నల్గొండ పార్లమెంట్ పరిధిలో నువ్వా నేనా అన్న రీతిలో ప్రచారం సాగుతుంది. చివరకు ఓటర్ దేవుళ్లు ఎవరిని గెలిపించనున్నారో వేచి చూడాల్సిందే.

# అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవిఎంల తరలింపు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

చివ్వెంల మేజర్ న్యూస్ః లోక్‌సభా ఎన్నికల నేపథ్యంలో మొదటి ర్యాండమేజేషన్ తదుపరి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎంలను పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎంల గోదాంలో ఈవిఎంల తరలింపు ప్రక్రియను జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బిఎస్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రిజర్వ్‌డ్ 25 శాతంతో బి.యు.లు 1500, సి.యు.లు 1500, అలాగే 40 శాతం రిజర్వ్‌డ్‌తో 1680 వివిప్యాట్‌లు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏ.ఆర్.ఓ.ల ఆధ్వర్యంలో పోలీస్ భద్రత నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని అలాగే ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రతా తదుపరి రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు సూర్యాపేట వేణు మాధవ్, కోదాడ సూర్యనారాయణ, హుజూర్ నగర్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, తహశీల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు.

### ఇదుగో రుణమాఫీ–అదుగో రుణమాఫీ

# కల్లిబెల్లి మాటలతో కాంగ్రేస్ నైజం

### భువనగిరి బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4 నెలలు గడుస్తున్న రైతులకు రుణమాఫీ చేయని కాంగ్రేస్ ప్రభుత్వ మాటలను నమ్మ వద్దు అని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా మాటలాడుతు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రేస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత నేటికి రుణమాఫీ చేయలేదని అన్నారు.పార్లమేంట్ ఎన్నికల సందర్బంగా మరల తెలంగణ ప్రజలను మభ్యపెట్టుటకు రైతు రుణమాఫీని ఆగస్టు-15లోపల చేస్తానని చేప్పడం విడ్డూరం అని తెల్పారు.విడుతల వారిగా అని మంత్రి వెంకటరెడ్డి అంటున్నారని,మిగత మంత్రులు మాత్రం రుణమాఫీ సంవత్సర కాలం పడుతుందని తెల్పారని అన్నారు.రైతు రుణమాఫీ పేరుతో రాష్ట్ర రైతులను కాంగ్రేస్ ప్రభుత్వం నట్టేట ముంచుతుందని తెల్పారు.అసేంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు రూ॥2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని నేటికి చేయలేదని తెల్పారు.ఇకనైన తెలంగాణ రైతులు కాంగ్రేస్ ప్రభుత్వం నమ్మవద్దు అని,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్దులను గెలిపించాలని కోరారు.

# చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలి

### – కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ : మునుగొడులో జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రేస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్దాయి సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోని మాటలాడుతు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలుపించుకోవాలని కోరారు.ప్రతి కార్యకర్త కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన “ఆరు గ్యారంటి”పథకాలను విస్త్రుంగా వివరించాలని కోరారు.రాష్ట్రంలోని భువనగిరి పార్లమెంట్‌ను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని తెల్పారు.

## శ్రీ సీతారాముల దీవెనలతో అందరు సంతోషంగా ఉండాలి

### - ప్రమోద్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్‌ః శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలోని అందరు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్ తెల్పారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డులోని 2వ ట్యాంక్ దగ్గర భక్త జన మండలి యూత్ ఆద్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో 10వ వార్డు కౌన్సిలర్ ప్రమోద్ కుమార్, 20వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణం నిర్వహించడానికి దాతలు రాచమల్ల మల్లేశం, ఈరేకార్ రాజ్ కుమార్ మరియు అధిక సంక్యలు భక్తులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు తల్లి మృతి

తుర్కపల్లి మేజర్‌న్యూస్‌ః తుర్కపల్లి మండల పరిదిలోని రాంపూర్ తండాకు చెందిన జర్నలిస్టు భానోత్ చక్ర నాయక్ (మనతెలంగాణ భువనగిరి టౌన్, క్రైం) తల్లి మరణిం చారు. ఈ సందర్భంగా తోటి జర్నలిస్టులు ఆమే మరణానికి సంతాపం తెల్పారు.

### మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో

## ఉచిత మేగా వైద్య శిబిరం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి మండల పరిదిలోని వడపర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో మెడిసిటి ఆసుపత్రి మేడ్చల్ సహకారంలో మేగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్ కంటి పరీక్షలను నిర్వహించారు. అదేవిదంగ చెవి, గొంతు, ముక్కు, వరబీజం, థైరాయిడ్, గడ్డలు, మోకాళ్ళ నోప్పుటు, నడుము నోప్పులు, ఉపిరితిత్తుల సమస్యలు పరిక్షించి ఉచితంగా మందులను పంపిణి చేసారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 110 మందికి పరిక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన 25 మందికి మెడిసిటి ఆసుపత్రికి రెఫర్ చేసారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు తస్తగిరి, రంజిత, రమ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి ఆంజనేయులు జన్మది నం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు యలమర్తి ఏసోబు, కె రాకేష్, చిన్నపంగు విజయ్, పి శ్రీకాంత్, గణేష్, కె శ్రీరాం, ఎం మనోజ్, సామేలు, అనిల్ పాల్గొన్నారు.

## కుంభం కీర్తిరెడ్డిని కలసిన కాంగ్రేస్ నాయకులు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కూతురు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కుంభం కీర్తిరెడ్డిని భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ,కాంగ్రేస్ సీనియర్ నాయకులు సుక్క స్వామి ఆద్వర్యంలో పలువురు కాంగ్రేస్ నాయకులు కలసినారు. ఈ సందర్భంగా కుంభం కీర్తి రెడ్డి మాటలాడుతు గత 40 సంవత్సరాల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి భువనగిరి గడ్డపై కాంగ్రేస్ జెండా ఎగరవేసినారని, అదేవిదంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్ది చామల కిరణ్ కుమార్‌రెడ్డిని కూడ అత్యధిక మోజార్టీతో గెలిపించుకోవాలని, అందుకు కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన "ఆరు గ్యారంటి" పధకాలను నియోజక వర్గంలో ఇంటింటికి తీసుకు పోయి ప్రజలను చైతన్యం చేసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. అందుకు బూతు స్దాయి నుండి ప్రతి ఒక్కరు కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు,మాజీ సర్పంచ్ సుక్క స్వామి, పులిగిల్ల బాలయ్య ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ,గొల్లపల్లి ఆశోక్,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేతుల మీదగా బి-ఫామ్ అందుకున్న క్యామ మల్లేష్



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదగా భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్ది క్యామ మల్లేష్ బి-ఫామ్‌ను అందుకున్నారు. బి-ఫామ్‌తో పాటు 95లక్షల చెక్‌ను అందుకు న్నారు. వీరి వెంట మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునిత,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు,కార్పోరేషన్ మాజీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

మేళ్లచెరువు మేజర్ న్యూస్‌ః మండలంలోని గాంధీనగర్ తండ గ్రామనికి చెందిన అజ్మీర కొటియా నాయక్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించిన మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ గాయం గోపి రెడ్డి, ఎంపీటీసీలు టీకంగారు పొనగండ్ల పుష్ప కృష్ణారెడ్డి కొండా వెంకటేశ్వర్లు, కన్నెబోయిన శ్రీను, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్, జయరాం నాయక్ పద్మ పాల్గొన్నారు.



## వ్యవస్థ షార్ట్ ఫిల్మ్ ప్రారంభించిన మంత్రి ఉత్తమ్





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ వాసులు ప్రస్తుత రాజకీయాలపై నిర్మించిన వ్యవస్థ 2 వెబ్ సిరీస్ షార్ట్ ఫిల్మ్‌ను మంత్రి ఉత్తమ్ ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంత నటులు, నిర్మాతలు ఆర్ శ్రీనివాస్, బి లికిత్ కుమార్, పూజిత్ కుమార్, దర్శకుడు సాయి నిఖిల్ నటులు బుడిగం నరేష్, దేవరకొండ రమేష్, గుండపునేని ప్రభాకర్ రావు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం వెంకటయ్య, సత్యనారాయణలను అభినందించారు. ఎమ్మెల్యే పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హవా...

### కూసుకుంట్ల వైఫల్యంతో పార్టీకి బై బై చెప్తున్నా జడ్పిటిసి పాశం

### నేడు 400 మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్‌లోకి చేరిక

### భువనగిరి పార్లమెంట్ సీటు హస్తగతం కాబోతుందా...?

మర్రిగూడ మేజర్ న్యూస్‌ః ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హవా మండలంలో జోరుగా కొనసాగుతుంది. ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చే స్తూ వెళ్లడం రాజగోపాల్ రెడ్డి ప్రజలకు దగ్గరగా ఉండడంతో ఆయనకు ఆదరణ పెరుగుతుంది. మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిపై రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక ఫోకస్ చేస్తూ మెరుగైన వైద్య సేవల కోసం ప్రయత్నిస్తున్న విషయం ప్రజలకు అర్దమవుతుంది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు స్పష్టమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూసుకుంట్లపై అసంతృప్తిగా ఉన్న జెడ్పిటిసి పాశం సురేందర్‌రెడ్డి మండల వ్యాప్తంగా ఉన్న తన రంగాన్ని సిద్ధం చేసుకుంటూ నేడు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నారు. ముగ్గురు మాజీ సర్పంచులు, ముగ్గురు ఎంపీటీసీలు, దాదాపు 400 మంది కార్యకర్తలతో ఆయన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్దం పుచ్చుకోనున్నారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న పాశం సురేందర్ రెడ్డి ఆ పార్టీకి వీడ్కోలు చెప్తున్నారనే విషయంలో మండలంలో వైరల్ అవడంతో టీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మాజీ సర్పంచులు సైతం కాంగ్రెస్ గూటికి చేరడానికి సిద్దంగా ఉన్నారు. బిజె పి పార్టీ నుండి సీనియర్ లీడర్లతో అసంతృప్తి చెంది కొంతమంది ఒక గ్రూపుగా ఏర్పడి కాంగ్రెస్ నాయకులతో మంతనాలు జరుపుతున్నట్టు తాజా సమాచారం. దీంతో మండలంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి రాజగోపాల్ రెడ్డి తోటి సాధ్యమని పార్టీల కతీతంగా కాంగ్రెస్ వైపు చూస్తున్న పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా దీని ప్రభావం భువనగిరి పార్లమెంట్ ఎలక్షన్లో భారీగానే చూపుతుందని ఇంటలిజెన్స్ రిపోర్ట్. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రవాహం ఇలాగే కొనసాగితే భువనగిరి పార్లమెంట్ సీటు హస్తగతం అవుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదు

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ పేదోల్ల పార్టీ కుటుంబ పార్టీ కాదు
- కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం డబ్బుల కోసం పాకులాడే వ్యక్తులు కారు
- భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి





మునుగోడు, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కొనే దమ్ము ధైర్యం ఈ ప్రపంచంలో ఎవరికీ లేదని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని కుటుంబ పార్టీ కాదనీ ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం, వ్యక్తులు డబ్బుల కోసం పాకులాడే వ్యక్తులు కాదని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలు చాల చైతన్య వంతులని కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రభుత్వ ఏర్పాటుకు జై కొట్టారన్నారు. మాజీ సిఎం కేసీఆర్ కుటుంబ పాలనలో చేసిన పాపాలు ఒక్కొక్కటిగా వెలికి తీయడం ఖాయం అన్నారు.గత ప్రభుత్వ హాయంలో చేసిన పాపాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. లిక్కర్స్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత జైలు పాలు అవుతుందని గతంలో ఎన్నో మార్లు చెప్పానన్నారు. నా రాజీనామా వల్లనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. అది గమనించిన మునుగోడు నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. నన్ను ఏ విధంగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారో అదే విధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారంటీని పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.పార్లమెంటు ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిపెస్టో ఐదు న్యాయాలు 25 గ్యారంటీలను వివరించాలన్నారు. ఈనెల 21 ఆదివారం నాడు భువనగిరిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంఎల్ఏ మల్రెడ్డి రంగారెడ్డి, నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు పున్న కైలాస నేత,రాపోలు జయప్రకాష్, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మరియు మునుగోడు పిఎసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి భువనగిరి పార్లమెంటు ఎన్నికల కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బూడిద లింగయ్య యాదవ్ జాల వెంకన్న యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, బోయపర్తి ప్రసాద్, బోయ సురేష్, మునుగోడు నియోజకవర్గంలోని వివిడ్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### ఎంపీపీ కొండూరు భవానిపవన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని చింత పల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరు భవాని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎండిఓ సుజాత, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, మండల ప్రజాపరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్నికల పోలింగ్ కేంద్రం(170)లో మార్పును ఓటర్లు గమనించాలి

### తహసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నిర్వహించే పోలింగ్ కేంద్రం (170)ని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి గదికి పోలింగ్ కేంద్రాన్ని మార్చినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్ర ములో మార్పు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల ద్వారా ఎలక్షన్ కమిషన్‌చే ఆమోదిం చబడి మార్చబడినట్లు వారు తెలిపారు. ఈ విషయాన్ని పోలింగ్ కేంద్రంలోని ఓటర్లందరూ గమనించాలని తహసిల్దార్ కోరారు.

## భూదానోద్యమం దేశానికే ఆదర్శం

### గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదానోద్యమం దేశానికే ఆదర్శం అని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారము భూదా నోద్యమానికినాంది పలికి నేటికీ 73 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పురపాలక కేంద్రంలో భూధాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టూరిజం పార్కులోని భూదానోద్యమానికి నాంది పలికిన ఆచార్య వినోబాభావే ప్రధమ భూ దాత వెదిరే రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే, వెదిరే రామచంద్రారెడ్డి స్ఫూర్తి పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల వారికి మేలు జరిగిందని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రోత్సహించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోనారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నోముల గణేష్, ఏలే బిక్షపతి, కొయ్యడ నరసింహ, వేషాల మురళి, సార బాలయ్య, కర్నాటి అంజమ్మ, గునిగంటి మల్లేష్, ఇబ్రహీంపట్నం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లైటింగ్ ప్రభలను ప్రారంభించిన ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మండలంలోని రామాపురం గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చే సిన లైటింగ్ ప్రభలను రిబ్బన్ కట్



చేసి ప్రారంభించిన మేళ్లచెరువు ఎంపిపి కోట్టే పద్మ సైదేశ్వరరావు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి ఎడమ కాలవ మాజీ చైర్మన్ లక్ష్మి నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య, రంగిశెట్టి వెంక య్య, జెడ్పిటిసి శాగం పద్మ గోవింద రెడ్డి, యువ నాయకులు కొట్టే మాధవరావు, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గోపిరెడ్డి, ఎక్స్ వార్డు మెంబర్లు నూకల ప్రకాష్, శివంగుల రామ నరసయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ ఇమామ్, వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో వైభవంగా సాగిన రథోత్సవం

కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః కొండమల్లేపల్లి పట్టణంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి శోభయాత్ర ఘనంగా జరిగింది. పాత ఊరు ఆంజనేయ స్వామి గుడిలో పూజలతో మొదలైన శోభయాత్ర వందలాది మంది భక్తులతో మల్లేపల్లి కూడలి నాలుగు రోడ్ల వైపుగా దిగ్విజయంగా సాగి విజయవంతంగా ముగిసింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగిన ఈ యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నీటితో అభిషేకాలు చేస్తూ కొబ్బరికాయలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఎండను సైతం లెక్క చేయకుండా పాదరక్షలు లేకుండా మండు టెండలో కన్నుల సంబురంగా సాగిన శోభాయత్రా విజయవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## హాలియా పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి రాజశేఖర్ రాజు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పోలీస్ స్టేషన్‌ను అకస్మాతిగా తనిఖీ చేసిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు సిఐ జనార్ధన్ రికార్డులు తనిఖీ చేసి ఎన్నికల విషయాల పైన సూచనలు ఇవ్వటం జరిగింది. ఎన్నికల నిబంధన యందు ఉల్లంఘించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా సిబ్బందికి సూచనలు తెలియపరిచినాడు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ రెడ్డి హాలియా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవము, జాతర

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి పవన్ కుమార్

### జాతరకు పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. గురువారం గోడకండ్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవము సందర్భంగా జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల గోపాల్ లక్ష్మమ్మ, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు, యువసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లోజు జగన్ చారి, శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పోలేపల్లి నరేష్, శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టే పర్వతాలు, మాజీ సర్పంచ్ విజయ గోవర్ధన్, ఆలయ ధర్మకర్తలు మద్దెల కృష్ణ, రాము, ఉమ, లక్ష్మమ్మ, యాదయ్య, జంగయ్య వెంకటయ్య, గ్రామ పెద్దలు మాస భాస్కర్, బాజపెల్లి నిరంజన్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, బండారు. సీతారాములు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. బంధువులు ఆడపడుచులు రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. రథోత్సవం సందర్భంగా గోడకండ్ల, మాల్ వెంకటేశ్వర్‌నగర్, పోలేపల్లి రాంనగర్, సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. రథోత్సవానికి వచ్చిన ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, పలువురు ప్రముఖులు, నాయకులకు, గ్రామ పెద్దలకు, విలేకరులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇడుకుల్ల రాము, అడ్వకేట్ రాము సాగర్, ఐటి శ్రీరాములు, వ్యాపారస్తులు సెల్వరాజ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.



## బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కై ఇంటింట ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై గురువారం మండల కేంద్రంలో ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం పార్టీ కార్యకర్తలతో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రంలో మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. కేంద్రంలో మోడీ భువనగిరిలో బూర గెలుపు అని నినాదాలు చేస్తూ భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల నాయకులు ఏర్పుల నాగేష్, ఎండి సాజిద్, వట్టికోటి వెంకన్న, మునగాల శ్రీనివాస చారి, కొల్లేటి మహేష్, బక్క భాస్కర్, మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

### నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని మేల్లవాయి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి అవినీతికర కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి 10 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు దేశాన్ని దోచిపెట్టిందని అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి విపరీతమైన ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలిపారు ప్రభుత్వ రంగ సంస్థలను దోపిడీదారులకు కట్టబెట్టారని తెలిపారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని ఉన్న ఉద్యోగాలను ఉడబికి నిరుద్యోగాన్ని పెంచి పోషించారని తెలిపారు దేశంలో మత ఘర్షణలు సృష్టించి లబ్ధి పొందాలి అనే ప్రయత్నాలు బిజెపి చేస్తుందని విమర్శించారు బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు కోరుకుంటుందని అన్నారు. బిజెపి ఓడించాలని అన్నారు కాంగ్రెస్ రాష్ట్రంలో కోతి చేష్టలు మాని ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు ఆరు గ్యారెంటీలు అంటూ ఊదర గొడుతున్నారని ఈ రాష్ట్రం అభివృద్ధికి అవసరమైన ఎజెండా కాంగ్రెస్ వద్ద లేదని తెలిపారు. టిఆర్ఎస్ రాష్ట్రంలో నిరుద్యోగుల పొట్ట కొట్టిందని దోపిడీదారులకు బార్ల తలుపులు తెరిచి దోపిడీ అందినంత దోచేశారని అన్నారు ఎన్నికల్లో ప్రజా సమస్యల కోసం నికరంగా నిలబడి పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు రేపు 19న సిపిఎం అభ్యర్థి నామినేషన్ వేనున్నట్లు అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, మేళ్లవాయి శాఖ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు భాషపాక ముత్తిలింగం, కొమ్ము ముఖేష్, రాములు, వెంకటయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో కలిసి కవతు చేపడుతున్న పోలీసులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం యాదగిరిగుట్ట పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణ ప్రధాన రహదారి వెంట ఈ కవాతు చేపట్టారు. ప్రజలు నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలని చైతన్యం చేయడానికి ఈ కవాతు చేపట్టినట్లుగా ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సీఐ రమేశ్, ఎస్సైలు ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ అత్యాచారం కేసులో 20 ఎళ్ల జెలు శిక్ష

### 53 వేల జుర్మాణ, తీర్పునిచ్చిన కోర్టు

డిండి, మేజర్‌న్యూస్ ; మైనర్ బాలికలను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన సంఘటన మండల పరదిలో 2022 లో జర్గడంతో కేసు నామోదు చేయబడిందని అట్టి కేసులో కోర్టు నేరానికి పాలుపడిన అంగోతు వినోద్ తండ్రి దాస్రు (27) నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం మర్రిపల్లి తండకు చేందిన వ్యక్తికి 20 సం။రాలు జేలు శిక్ష, 53 వేల జుర్మాణ విదించినట్లు నేడు తిర్పు వచ్చిందని గురువారం యస్.ఐ రాజు వివరించారు. ఈ కేసులో అప్పటి సిఐ పరుశురామ్, ఇప్పటి సి.ఐ సురేస్ యస్.ఐ గా వున్నారని కేసు 07- 06-2022న నామోదైనట్లు తెలిపారు. పిపి వెంకట్ రెడ్డి, కోర్టు ఆపీసర్ కృష్ణ వున్నారని యస్.ఐ తెలిపారు.

### ఎన్నికల సన్నాహక సమావేశానికి

## కోదాడకు తరలిన నడిగూడేం కాంగ్రెస్ శ్రేణులు

నడిగూడేం,మేజర్‌న్యూస్:కోదాడ లో జరిగే నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశానికి నడిగూడేం మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్ళారు. ఈకార్యక్రమం లో స్థానిక నాయకులఉ ఎంపిటీసీ గుండు శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు పద్మా శ్రీనివాస్, నాయకులు కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్,గులాం,తదితరులు పాల్గొన్నారు.

**మునగాల లో...** మండల కేంద్రం తో పాటు మండలం లోని అన్ని గ్రామాల నుండి కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశానికి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు. ఈకార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి,జడ్పీటీసీ నల్లాపాటి ప్రమీల శ్రీనివాస్, వైస ఎంపీపీ బుచ్చిపాపయ్య, పలువు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ బెల్లం ద్వారా చేసిన పానకం పంపిణీ

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రెడ్లకుంట గ్రామంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శ్రీ రామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ బెల్లం ద్వారా తయారు చేసిన పానకం భక్తులకు పంపిణీ చేశారు. సుమారు రూ.30 వేలు ఖర్చు చేసి పానకం తయారుచేయించినట్లు వివరించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



# అన్ని వయసుల వారికీ పెరుగుతున్న ఫ్యాటీ లివర్

- ఒకేచోట కూర్చుండిపోవడం వల్లే ఈ సమస్య,
- సమతుల ఆహారం, వ్యాయామం చాలా అవసరం,
- కిమ్స్ ఆస్పత్రి కాలేయ వైద్య నిపుణుడు డాక్టర్ సచిన్ డాగా,
- నేడు అంతర్జాతీయ కాలేయ దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవలి కాలంలో ఎదుగుదల దశలో ఉన్న పిల్లలు, యువత, మధ్యవయసువారు.. ఇలా ప్రతి ఒక్క వయసు వారికీ ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువగా ఉంటోంది. ఇది ప్రధానంగా మన జీవనశైలి వల్లే వస్తుంది. చాలామంది ఫ్యాటీ లివర్ ఉన్నంత మాత్రాన ఏమవుతుం దని అడుగుతుం టారు. దాన్ని కేవలం గుర్తించి వదిలేయడం కాదని, భవిష్యత్తులో వచ్చే ఎన్నో సమస్యలకు అది సూచిక లాంటిదని కిమ్స్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కాలేయ వైద్య నిపుణు డు డాక్టర్ సచిన్ డాగా తెలిపారు. ఈ నెల 19న అంతర్జాతీయ కాలేయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్యాటీలివర్ ఉందంటే, మన శరీరంలో విపరీతం గా కొవ్వు పేరుకుపోతోందని అర్థం. మనకు మధుమేహం,లేదా కొలెస్ట్రాల్ పెరిగిపోతున్నా యని తెలుసుకోవాలి. వాటికి సంబంధించిన సమస్యలూ వస్తాయి. అంతేకాదు, ఫ్యాటీ లివర్ వల్ల కూడా కొన్ని ప్రమాదాలుంటాయి. దానివల్ల క్రమంగా స్టీటోహెపటైటిస్, సిరోసిస్ ఏర్పడి, చివరకు కాలేయం పూర్తిగా పాడైపోతుంది. కొన్ని కేసుల్లో ఫ్యాటీలివర్ నుంచి కాలేయ కేన్సర్ కూడా వస్తుంది. ఇంత తీవ్రమైన దుష్ప్రభావాలు ఉన్న ఈ ఫ్యాటీ లివర్ను మనం పూర్తిగా నివారించు కోవచ్చు, దాన్నుంచి బయటపడొచ్చు కూడా.దాని వల్ల కలిగే ప్రమాదాలు, బయటపడేందుకు, నివారించేందుకు ఉన్న మార్గాలు చాలానే ఉన్నాయి. కొవిడ్ తర్వాత చాలావరకు వర్క్ ఫ్రం హోం కారణంగా ఒకేచోట కూర్చుండిపోతున్నారు. గంటకు పైగా ఒకేచోట కూర్చున్నట్లు అనిపిస్తే వెంటనే లేచి, 10 నిమిషాలు అటూ ఇటూ నడవండి. బయటి ఆహారం తినడం పూర్తిగా మానేయండి. రోజూ రెండుపూటలా కలిపి 400–500 గ్రాముల కూరగాయలు అన్నంలో తప్పకుండా ఉండాలి. ప్రతి భోజనంలో 100–125 గ్రాముల పప్పు, సోయా, చోళే, రాజ్మా, మొలకలు, పల్లీలు..ఇలాంటివి ఉండాలి. లేదా రోజూ కోడిగుడ్లు, చేపలు లేదా ఉడకబెట్టిన చికెన్ తినచ్చు. రోజూ 25 గ్రాముల నెయ్యి తప్పకుండా తినాలి. వీటితోపాటు అన్నం లేదా రొట్టెలు, వేయించని ఏవైనా తినచ్చు. వేపుళ్లు, ఐస్క్రీంలు దాదాపు పూర్తిగా మానేయాలి. రాత్ర భోజనం అయిన 16 గంటల తర్వాత ఏదైనా ఆహారం తీసుకుంటే బరువు తగ్గే అవకాశం ఎక్కువ. రోజూ 12వేల అడుగులు నడవాలి. ఇంటెర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల మన శరీరంలో ఫ్యాట్ మెటబాలిజం పెరుగుతుంది, క్యాలరీలు తీసుకోవడం తగ్గి, ఇన్సులిన్ మెరుగుపడుతుంది. గుండె కొట్టుకునే వేగం బాగుంటుంది, లిపిడ్ మెటబాలిజం బాగుంటుంది, పొట్టలో కొవ్వు తగ్గుతుంది, బీపీ తగ్గుతుంది. శరీరంలో వాపు తగ్గడం వల్ల కీళ్ల నొప్పులు రాకుండా ఉంటాయి. ఇంటెర్మిటెంట్ ఫాస్టింగ్ వల్ల బరువు బాగా తగ్గకపోవచ్చు గానీ, నడుం చుట్టుకొలత తగ్గుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. గుండె రక్తనాళాల్లో బ్లాకులు బాగా తగ్గుతాయి. అన్నం తిన్న 10–12 గంటల తర్వాత వ్యాయామం చేస్తే కాలేయం దగ్గర ఉన్న కొవ్వు కూడా కరిగిపోతుంది. అంతర్జాతీయ కాలేయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరం మనకు మనం ఒక ఒట్టు వేసుకోవాలి. కాలరీలు తగ్గించాలి, ప్రోటీన్లు తీసుకోవాలి, వ్యాయామం చేయాలి. శరీరానికి విశ్రాంతి ఇవ్వాలంటే కొంత శ్రమించడమే సరికొత్త మార్గం అని డాక్టర్ సచిన్ డాగా వివరించారు.

# సోమనాథ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ కాళికామాత విగ్రహ యంత్ర ప్రతిష్ఠ

వనస్థలిపురం,మేజర్న్యూస్ःవనస్థలిపురంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుండి 21 వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ కాళికామాత విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్షేత్ర కమిటి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 19వ తేదీ శుక్రవారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్ట, సంకల్పం కార్యక్రమాలతో పాటు కళికామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, 20వ తేదీ శనివారం కాశీపీఠం పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ శివనాగేంద్ర సరస్వతి మహా స్వామీజీ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, మంటప పూ, కళాన్యాస హోమం, మంటప దేవతా హోమం, చండీ హోమం, హారతి, మంత్ర పుష్పం, సాయంత్రం 6గంటల నుండి మండప పూజ, ధాన్యాదివాసం, వయాధి వాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం, హారతి, మంత్ర పుష్పం, తీర్ద ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని, 21వ తేదీ ఆదివారం జగన్మాత సేవలో శ్రీ రేణుకా రాజ రాజేశ్వరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మెళ్లూరి నవీన్ శర్మ పర్యవేక్షణలో విగ్రహ ప్రతిష్ట, పూజాది కార్యక్రమాలు జరుగుతాయని, పూజా కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు 3 రోజుల ముందుగా కమిటి వారిని సంప్రదించాలని, భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని క్షేత్ర కమిటి సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

# ఎల్బీనగర్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ःలోక్సభ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ఎల్బీనగర్ చౌరస్తాలో మల్కాజ్గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డి తో కలిసి టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి, రెడ్డు డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్గౌడ్, మిద్దెల జితేందర్, దర్పల్లి రాజశేఖర్రెడ్డి, సామ రమణారెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, కుట్ల నర్సింహ్మాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్కు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉంది : కొలను హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎంపీ పట్నం సునీతా మహేందర్ రెడ్డికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ అందించి పార్లమెంట్కు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తపై ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ 125 డివిజన్ మెట్రో ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అన్ని డివిజన్ల మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, అన్ని డివిజన్ల మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోకసభ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# పద్య నాటకం తెలుగు వారి సొత్తు







వనస్థలిపురం,మేజర్న్యూస్ःపద్య నాటకం తెలుగు వారి సొత్తు అని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఏప్రిల్ 17వ తేదీ బుధవారం అలకాపురి సాయిమందిర్ లో జరిగిన శ్రీ రామ నవమి వేడుకలలో భాగంగా శ్రీ చోడేశ్వరి నాట్య కళా మండలి వారు అలకాపురి పెద్ద పార్కులో ప్రదర్శించిన శ్రీ రామాంజనేయ యుద్ధం నాటికలోని యుద్ధ ఘట్టం సన్నివేశం ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ ప్రదర్శనలో శ్రీ రాముడుగా వల్లూరి శ్రీ హరిరావు, ఆంజనేయుడుగా తెలంగాణ కళా రత్న అవార్డు గ్రహీత మణిపాల్రెడ్డ, నారదుడుగా మరదాపు రామ్మోహన్రావులు నటించి తమ అద్భుత నటనతో ఆయా పాత్రలకు న్యాయం చేకూర్చారు. ప్రముఖ రంగ స్థల నటుడు మల్లాది వెంకటరమణ సహకారంతో నిర్వహించిన ఈ నాటక ప్రదర్శనకు ముందు మృదుల, మహిత్, ఆద్య, ఆఖ్యలు భక్తిగానంతో ప్రేక్షకులను ఓలలాడించగా ఆ చిరంజీవులను పొత్తూరి పొత్తూరి గిరిజాకుమారి, జ్యోతి సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో కార్యక్రమంలో పాల్గొన వక్తలు ప్రసంగిస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు నాటక రంగ దినోత్సవ సమావేశాలు జరుగుతున్న ఈ తరుణంలో ఈ నాటకం ప్రదర్శించటం ముదాహవం అని పేర్కొన్నారు. సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు శ్రీ రాముని పాత్రధారుని సత్కరించగా సాయి ట్రస్ట్ సభ్యులు పి.వి.జి.కె మూర్తి, వీరేందర్, శ్రీ మాన్ ఇతర నటీ నటులను, సంగీతాన్నందించిన డి.వి. శ్రీనివాస్, వీరబాబు, మేకప్ మాన్ బొంత శ్రీనివాస్రావులను సత్కరించారు.

# 'అంజనీ కుమారి'కి బంగారు నంది పురస్కారం ప్రదానం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ः శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో పీవీపీ అంజనీ కుమారి(తెలంగాణ సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్)కి 'బంగారు నంది' పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. తెలంగాణలోని పలు రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఇతర స్టడీ ఓరియంటెడ్ మెటీరియల్ అందజేస్తూ ఎంతో సేవ చేస్తున్న అంజనీకుమారిని సంస్థ కీర్తించింది.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక లోని పాఠశాల విద్యార్థులకు కూడా అంజనీకుమారి సేవలను అందించడం గమనార్హమని వక్తలు పేర్కొన్నారు. కలాం విజన్ యువతేజం ట్రస్టు ఆధ్వర్యంలో తమ సేవలను అందిస్తున్నట్లు అంజనీ కుమారి తెలిపారు. బంగారు నంది పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందని అంజనీకుమారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడు

## అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం

## గొల్లపల్లి విరాట్‌నగర్‌లో ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

## – కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని విరాట్‌నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం అని ఆయన అన్నారు. సీతారాముల విశిష్టతను ఆయన కొనియాడారు. సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. శ్రీరామచంద్రస్వామి మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. సత్యమార్గాన్ని అనుసరిస్తూ తండ్రి ఆదేశాన్ని పాటించిన రాముడు ఎన్నో కష్టాలు పడ్డాడు. పద్నాలుగేండ్ల పాటు అడవుల్లో ఉన్న తర్వాత అయోధ్య చేరుకున్నాడు. అప్పుడు జరిగిన శ్రీరామ పట్టాభిషేకం చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని భక్తులు భావిస్తారు.శ్రీ సీతారాముల కల్యాణం జరిగింది కూడా ఇదే రోజే కావడం విశేషం. అందుకే శ్రీరామ నవమి నాడు ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణం జరుపుతారు. భక్తులకు పానకం, వడపప్పు పంచిపెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల నర్సింహ, సుంకోజు ఈశ్వరయ్య, మాణిక్యం, రవి, నర్సింహ, లింగ బ్రహ్మం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ ఉత్సవ వేడుకలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంతో పాటు కురుమేడు, వెంకటంపేట, గోడకండ్ల, తక్కలపల్లి, మాల్ వెంకటేశ్వర్‌నగర్ ఘనంగా నిర్వహించారు.



# మంత్రిని కలిసిన జిల్లా నాయకురాలు

మోత్కూర్ మేజర్ న్యూస్‌: రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కర్నె జ్యోతి వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016–17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు. ప్రత్యేక చట్టం కావాలి దేశంలో సమసమాజం రావాలన్నా.

# పీఆర్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క




మర్రిగూడ మేజర్ న్యూస్: పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా చెల్లం పాండురంగారావు చేస్తున్న సమాజ సేవ అభినందనీయమని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. పాండు రంగారావు పాడిన తిరగబడ్డ పులిబిడ్డ గీతాన్ని ఉపముఖ్యమంత్రి గురువారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత, భారత జాతీ గర్వపడే మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్‌ను స్మరించుకుంటూ పాటను రాయడం చాలా గొప్ప విషయమని చెల్లంపాడు పాండురంగారావును ఆయన అభినందించాడు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసీ మెంబర్ భాస్కర్ , కొట్టం శ్రీనివాస్, చింటూ, గుండాల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కొరకు విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కొరకు విస్తృత ప్రచారం చేశారు. గురువారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో బూతు కమిటీ అధ్యక్షులు కొండ శంకర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ప్రధాని మోది ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య,బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బొల్లగిరి రమేష్, సీనియర్ నాయకులు పర్శ అంతిరెడ్డి, కంభంపాటి నర్సింహ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెగుదాల లింగస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, బొల్లగిరి కృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, పోలే వెంకటేశ్వర్లు, ఉప్పరి నర్సింహ, పంతంగి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



**వెూతక్కూర్ :** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం రాజన్నగూడెం, వెంకటేశ్వర కాలనీ, పద్మశాలి కాలనీలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కొణతం నాగార్జున్ రెడ్డి, దొంతి నర్సింహ్మారెడ్డి, గౌరు శ్రీనివాస్, గుజ్జ సోమనర్సయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, మామిడాల యాకేష్, బత్తుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

## వైద్య ఖర్చులన్నీ పూర్తిగా భరిస్తాం

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి








కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : విశ్రాంత ఉద్యోగుల వైద్య ఖర్చులన్నింటిని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కోదాడలో నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశానికి మంత్రి ఉత్తమ్ హాజరై మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్ట్‌లను పూర్తిగా పునరుద్ధరిస్తామన్నారు. ఇప్పటికే పలు ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, రావెళ్ల సీతారామయ్య, సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, అమృతారెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, పాండురంగారావు పాల్గొన్నారు.

# మొదటి రోజు మూడు నామినేషన్లు

## – కలెక్టర్ హనుమంత్ కె.జండగే




భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు దాఖలు అయినట్టు జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే తెల్పారు. ఈ ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు,బేతి నరేందర్,మర్రి స్వామి దాఖలు చేసినట్టు తెల్పారు.

# కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థుల విజయంలో సేవాదళ్ కృషి

## అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటా : పిట్టల బాలరాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ : గత 20 సంవత్సరాలుగా భువనగిరి పట్టణానికి చెందిన పిట్టల బాలరాజు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్‌లో పని చేస్తు,నేడు నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా నియమించారు. వీరి నియామకంను రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియమించారు. ఈ సందర్భంగా పిట్టల బారాజు మాటలాడుతు తాను కొన్ని సంవత్సరాలుగా సేవాదళ్‌లో వివిధ హోదాలలో పని చేస్తు కాంగ్రెస్ పార్టీ కృషికి సేవాదళ్ కార్యకర్తలు మరియు నాయకులు ఎంతో కృషి చేసినారు అని తెల్పారు. ముందుగా తనకు అవకాశం ఇచ్చిన అధిష్టానికి కృతజ్ఞతలు తెల్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్ది గెలుపు కొరకు నల్లగొండ,సూర్యపేట,పార్లమెంట్ అభ్యర్ది రఘువీర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తానని తెల్పారు. ఈ సందర్బంగా సేవాదళ్ పట్టణ,మండలం,గ్రామ స్దాయిలలో కర్యకర్తలంతా కలసి గెలుపు కోసం కృషి చేస్తానని తెల్పారు. ప్రతి ఓటర్‌ను కలసి ఆల్ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున్ కర్గె. రాహుల్ గాంధీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని సంక్షేమ పధాకాలను వివరిస్తానని తెల్పారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న “ఆరు గ్యారంటి”పథకాలను ప్రజలలోకి తీసుకుపోయి పార్లమెంట్ అభ్యర్దులను అత్యధిక మోజార్టీతో గెలిపించుకుంటామని తెల్పారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ది గెలుపుకు సేవాదళ్ కార్యకర్తలు కృషి చేస్తామని తెల్పారు. కేంద్రంలో కూడ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని తెల్పారు. తన నియామకంనకు కృషి చేసిన భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ రాజగోపాల్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి ధన్యవాధంలు తెల్పారు.

# రాజగోపాల్ రెడ్డిని ఇంచార్జిగా పెట్టగానే ప్రత్యర్థుల లాగులు తడిసినయ్

## – ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్‌కు రాజగోపాల్ రెడ్డిని ఇంచార్జిగా పెట్టగానే ప్రత్యర్థుల లాగులు తడిసినయ్–ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మునుగోడు గడ్డమీద నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలను కోరారు. గురువారం మునుగోడు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి రాజగోపాల్ రెడ్డితో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ అన్ని పార్లమెంట్ స్థానాల కంటే అత్యధిక మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించటం కోసం రాజగోపాల్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు. అన్ని స్థానాల కంటే కాంగ్రెస్ కార్యకర్తలు భువనగిరి పార్లమెంట్ స్థానంలో ఉవ్వెత్తున లేచి కదంతొక్కుతున్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎప్పుడో గెలిచారు. కేవలం మెజార్టీ కోసం ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్స్‌లో ప్రతి కష్టపడ్డ వారిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాజగోపాల్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోసం ఇంచార్జిగా వేయగానే ప్రత్యర్థులకు లాగులు తడిసాయని అన్నారు. ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోని కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు.

